# ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **మొత్తం ప్రశ్నలు: 150** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** భారతదేశ మొదటి సామాజిక మొబైల్ వాలెట్‌ను భారతీయ 'ట్రాన్స్ సర్వే' సంస్థ ఏ పేరుతో ప్రారంభించింది?

1) SKIPE 2) UDIO
3) SNAP CHAT 4) TRUE – CALLER

**2.** 2016, జనవరిలో నిబంధనలు ఉల్లంఘించినందుకు రిజర్వు బ్యాంకు ఏ బ్యాంకుకు కోటి రూపాయల జరిమానా విధించింది?

1) ఐసీఐసీఐ 2) ఇండియన్ బ్యాంకు
3) ఆంధ్రాబ్యాంకు 4) స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ట్రావెన్‌కోర్

**3.** 2016, జనవరి 9 నుంచి 11 వరకు 14వ ప్రవాసీ భారతీయ దివస్ ప్రధాన కార్యక్రమం న్యూదిల్లీలో జరిగింది.

(గాంధీజీ దక్షిణాఫ్రికా నుంచి భారత్‌కు తిరిగి వచ్చిన రోజు – జనవరి 9) అయితే ఎప్పటి నుంచి ప్రవాసీ భారతీయ దివస్‌ను నిర్వహిస్తున్నారు?

1) 2001 2) 2003 3) 2004 4) 2006

**4.** నీతి ఆయోగ్ మొదటి సీఈవో సింధుశ్రీ ఖుల్లార్. అయితే 2016 జనవరిలో కొత్త సీఈవోగా ఎవరు నియమితులయ్యారు?

1) అశోక్ మిశ్రా 2) అరవింద్ పనగారియా
3) అమితాబ్ కాంత్ 4) సుశీల్‌కాంత్ శర్మ

**5.** ఆర్థిక మందగమనం, వృద్ధిరేటు, నిరుద్యోగ సమస్యలు తీవ్రమైన నేపథ్యంలో 2016, జనవరిలో ఏ దేశంలో ఆర్థిక అత్యవసర పరిస్థితిని విధించారు?

1) ఫ్రాన్స్ 2) ఇటలీ 3) జర్మనీ 4) స్విట్జర్లాండ్

**6.** ప్రపంచంలో మొదటి ఫాస్ట్ ఆక్టింగ్ యాంటీ రేబిస్ (ANTI REBIS) మందును ఏ దేశంలో ప్రవేశపెట్టారు?

1) అమెరికా 2) రష్యా 3) భారత్ 4) బంగ్లాదేశ్

**7.** 2016, ఫిబ్రవరి 14న అండర్ – 19 క్రికెట్ వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో భారత్‌పై వెస్టిండీస్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఎన్నోసారి వెస్టిండీస్ అండర్ – 19 ప్రపంచకప్ విజేత అయ్యింది?

1) 1వ 2) 2వ 3) 3వ 4) 4వ

**8.** ఇటీవల 2016, ఫిబ్రవరిలో BCCI ఏ దేశానికి చెందిన అంపైర్ పై 5 సంవత్సరాల నిషేధం విధించింది?

1) ఇంగ్లండ్ 2) పాకిస్థాన్ 3) దక్షిణాఫ్రికా 4) న్యూజిలాండ్

**9.** 2016 ఫిబ్రవరి 9, 10 తేదీల్లో గవర్నర్‌ల సదస్సు ఏ నగరంలో జరిగింది?

1) విశాఖపట్నం 2) న్యూదిల్లీ 3) హైదరాబాద్ 4) ముంబయి

**10.** 2016, ఫిబ్రవరిలో పాకిస్థాన్‌లోని కరాచీలో సాహిత్య ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు హాజరు కాకుండా ఉండేందుకు ఏ ప్రముఖ బాలీవుడ్ నటుడికి పాకిస్థాన్ ప్రభుత్వం వీసా నిరాకరించింది?

1) సల్మాన్‌ఖాన్ 2) షారుఖ్‌ఖాన్ 3) ఆమిర్‌ఖాన్ 4) అనుపమ్‌ఖేర్

**11.** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 360 రోజులు గడిపి తిరిగి భూమికి సురక్షితంగా వచ్చిన వారు-

1) స్కాట్‌కెల్లీ 2) మైఖల్ కోర్నియెంకో
3) స్కాట్‌కెల్లీ, మైఖల్ కోర్నియెంకో 4) ఎవరూకాదు

**12.** కిందివాటిలో ఏ సమావేశం 2016, మార్చిలో న్యూదిల్లీలో జరగలేదు?

1) తొలి జాతీయ మహిళా సదస్సు
2) ప్రపంచ సూఫీ వేదిక తొలి సమావేశం
3) భారత్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థల సదస్సు
4) సార్క్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం

**13.** 2016, మార్చి 5న ప్రో కబడ్డీ లీగ్ సీజన్ – 3 విజేతగా పట్నా పైరేట్స్ ఆవిర్భవించింది. దిల్లీలో జరిగిన ఫైనల్లో ఎవరిని ఓడించి విజేత అయ్యింది?

1) తెలుగు టైటాన్స్
2) యు ముంబా
3) బెంగళూరు బుల్స్
4) బెంగాల్ వారియర్స్

**14.** 2016, మార్చి 15న స్థిరాస్తి బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. మనదేశ జీడీపీలో స్థిరాస్తి రంగం వాటా ఎంత శాతం?

1) 9%   2) 10%   3) 11%   4) 12%

**15.** 2016, మార్చి 6న బంగ్లాదేశ్‌లోని మిర్పూర్‌లో జరిగిన ఫైనల్లో భారత్ బంగ్లాదేశ్‌ను 8 వికెట్ల తేడాతో ఓడించి ఆసియాకప్ క్రికెట్ T – 20 విజేతగా నిలిచింది. అయితే ఫైనల్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ఎవరికి లభించింది?

1) రోహిత్ శర్మ   2) విరాట్ కోహ్లి   3) శిఖర్ ధావన్   4) అశ్విన్

**16.** కిందివాటిలో మిగతా 3 ద్రవాలతో పోలిస్తే ఏ ద్రవంలో హెచ్ఐవీ తక్కువ సాంద్రతతో ఉంటుంది?

1) రక్తం   2) వీర్యం   3) తల్లిపాలు   4) లాలాజలం

**17.** 2016, ఏప్రిల్‌లో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఓషియానియా దేశమైన పపువా న్యూగినియాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఇంతకు ఈ పపువా న్యూగినియా రాజధాని ఏది?

1) మెలికిక్   2) అపియా   3) హోనియురా   4) పోర్ట్ మోరెస్బీ

**18.** 2016, ఏప్రిల్‌లో ఇండో – థాయిలాండ్ నౌకా విన్యాసాలు జరిగాయి. దీనిలో భారత్‌కు చెందిన ఆధునిక డోర్నియర్ సముద్ర గస్తీ ఎయిర్‌క్రాఫ్ట్ సదుపాయం ఉన్న INS కార్ముఖ్ యుద్ధ నౌక పాల్గొంది. అయితే ఈ నౌకా విన్యాసాలు ఎక్కడ జరిగాయి?

1) బంగాళాఖాతం
2) అరేబియా సముద్రం
3) హిందూమహాసముద్రం
4) దక్షిణ చైనా సముద్రం

**19.** న్యాయసేవ సాధికార సంస్థల జాతీయ సమావేశం (14వది) హైదరాబాద్‌లో 2016, ఏప్రిల్ 19న జరిగింది. ప్రతీ 10 లక్షల జనాభాకు 50 మంది న్యాయమూర్తులు ఉండాలి. అయితే భారతదేశంలో సివిల్ కేసులు ఓ కొలిక్కి రావడానికి సగటున ఎన్ని సంవత్సరాలు పడుతుంది?

1) 10   2) 15   3) 20   4) 25

**20.** 2016, ఏప్రిల్‌లో బిహార్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ టెంకె లేని మామిడిని సృష్టించింది. దాని పేరు?

1) రత్న   2) అల్ఫాన్సా   3) సింధు   4) ఆషా

**21.** భారత్‌లోని మొదటి పునర్వినియోగ స్పేస్‌షటిల్ RLV – TD ను ఎప్పుడు ప్రారంభించారు?

1) మే 21, 2016   2) మే 23, 2016   3) మే 24, 2016   4) మే 27, 2016

**22.** 2016, మే 2న భారత్‌లో కార్చిచ్చు చెలరేగి కొన్ని వేల హెక్టార్ల అటవీ భూమి నాశనమైంది. అయితే కిందివాటిలో ఏ రాష్ట్రం దీని ప్రభావానికి గురికాలేదు?

1) ఉత్తర్‌ప్రదేశ్   2) ఉత్తరాఖండ్   3) జమ్మూకశ్మీర్   4) హిమాచల్‌ప్రదేశ్

**23.** దేశంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలను సందర్శించే భక్తుల కోసం రైల్వే శాఖ భారత దర్శన్ పర్యటక రైలును మే 7న ప్రారంభించింది. అయితే దీనిలో భాగంగా దక్షిణ భారత దర్శన్ ప్యాకేజీలోకి కిందివాటిలో ఏ ప్రదేశం రాదు?

1) తిరుపతి   2) చెన్నై   3) మైసూర్   4) బెంగళూరు

www.eenadupratibha.net

**24.** వెంట్రుకలను సరిచేయడానికి బ్యూటీపార్లల్‌లో వాడే మూలకం-

1) క్లోరిన్ 2) బంగారం 3) అల్యూమినియం 4) సల్ఫర్

**25.** 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వెజిటబుల్ రిసెర్చ్' ఏ నగరంలో ఉంది?

1) తిరువనంతపురం 2) పుణె 3) వారణాసి 4) జబల్‌పూర్

**26.** అంతర్జాతీయ ఖగోళ శాస్త్రవేత్తలు అంగారక గ్రహంపై ఉన్న కార్టర్‌కు పెట్టిన పేరేంటి?

1) రాంగ్‌టాంగ్ 2) ఇంగ్‌టాంగ్ 3) షియాంగ్ టాంగ్ 4) పైవన్నీ

**27.** 100వ కోపా అమెరికా కప్ ఫుట్‌బాల్ టోర్నీలో చిలీ విజేతగా నిలిచింది. 2016, జూన్ 27న అమెరికాలోని న్యూజెర్సీలో జరిగిన ఫైనల్లో పెనాల్టీ షూటౌట్‌లో 4 – 2 గోల్స్ తేడాతో అర్జెంటీనా జట్టుపై విజయం సాధించింది. అయితే గోల్డెన్ బూట్ అవార్డును ఎవరు గెలుచుకున్నారు?

1) అలెక్సీ శాంచెజ్ 2) క్లాడియో బ్రావో 3) ఎడ్వర్డ్ వార్గాస్ 4) ఎవరూకాదు

**28.** భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ ఆస్ట్రేలియన్ ఓపెన్ సిరీస్ టోర్నమెంట్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలిచింది. 2016, జూన్ 12న జరిగిన ఫైనల్లో సైనా చైనాకు చెందిన సున్‌యు పై విజయం సాధించింది. ఆస్ట్రేలియా ఓపెన్ నెగ్గడం సైనాకు ఇది రెండోసారి. అయితే ఫైనల్ మ్యాచ్ ఎక్కడ జరిగింది?

1) మెల్‌బోర్న్ 2) సిడ్నీ 3) కాన్‌బెర్రా 4) పెర్త్

**29.** 2016, జూన్ 20న మలేసియాలోని ఇండియన్ కల్చరల్ సెంటర్ ప్రాంగణంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇండియన్ కల్చరల్ సెంటర్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 2009 2) 2010 3) 2011 4) 2012

**30.** 2016, జూన్ 18న శ్రీలంకలోని జఫ్నా పట్టణంలో దురైయప్ప స్టేడియాన్ని భారత ప్రధాని, శ్రీలంక అధ్యక్షుడు ఇద్దరూ సంయుక్తంగా ప్రారంభించారు. అయితే ఈ స్టేడియం పునర్నిర్మాణానికి భారత ప్రభుత్వం ఎంత ఆర్థిక సహాయం అందించింది?

1) రూ.5 కోట్లు 2) రూ.6 కోట్లు 3) రూ.7 కోట్లు 4) రూ.8 కోట్లు

**31.** భారత రైల్వే సంస్థ రైల్వే ప్రమాదాలను నివారించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమం పేరేంటి?

1) ట్రైమిత్ర 2) ట్రైనేత్ర 3) ట్రైప్రమాద్ 4) ట్రైప్రహార్

**32.** అంబులెన్స్ సర్వీసుల కోసం మొబైల్ యాప్‌ను ప్రారంభించిన మొదటి రాష్ట్రం ఏది?

1) మహారాష్ట్ర 2) ఆంధ్రప్రదేశ్ 3) జమ్మూకశ్మీర్ 4) హిమాచల్‌ప్రదేశ్

**33.** 2016, జులైలో కిందివాటిలో ఏ దేశ రాజధానిలో రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు?

1) మంగోలియా 2) తుర్క్‌మెనిస్థాన్ 3) కిర్గిజిస్థాన్ 4) తజికిస్థాన్

**34.** 2016, జులైలో 'గడియారం వెనక్కి తిప్పండి' అని సుప్రీంకోర్టు అరుణాచల్‌ప్రదేశ్ విషయంలో తీర్పు చెప్పింది. అక్కడ కాంగ్రెస్ పార్టీని పునరుద్ధరించాలని, స్పీకర్ విధుల్లో జోక్యం చేసుకోరాదని తీర్పు ఇచ్చింది. అయితే స్పీకర్ తొలగింపును వివరించే అధికరణ?

1) 174 2) 177 3) 178 4) 179

**35.** 2016, జులైలో కొవ్వూరు అరటి పరిశోధనా కేంద్రంలోని శాస్త్రవేత్తలు అరటిలో కొత్త వంగడాన్ని సృష్టించారు. దాని పేరేంటి?

1) యన్ గాంబి Km – 5 2) ధయూ – 3

3) సింధు – 39 4) గోదావరి – 45 – BG

**36.** ప్రపంచ ముప్పు నివేదిక – 2016, ఆగస్టు ప్రకారం ప్రపంచ ముప్పు సూచీలో భారత దేశం 77వ స్థానంలో ఉంది. అయితే ఈ విపత్తు సూచీలో మొదటి స్థానంలో ఉన్న దేశం?

1) తువలు 2) వనౌట్ 3) ఫిజి 4) జిబవుటి

**37.** 2016, ఆగస్టులో ఏ తేదీన నీతి ఆయోగ్ ఏర్పాటు చేసిన 'ట్రాన్స్ ఫార్మింగ్ ఇండియా' తొలి ఉపన్యాస కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు?

1) ఆగస్టు 24 2) ఆగస్టు 25 3) ఆగస్టు 26 4) ఆగస్టు 27

**38.** కరెంట్ కోతలకు సంబంధించి విద్యుత్ సరఫరా కంపెనీల నుంచి వినియోగదారుల సమాచారం పొందేందుకు వీలుగా దేశవ్యాప్త హెల్ప్‌లైన్ నంబరు 14401 ను ప్రారంభించారు. అయితే ఈ సేవలు ఏ పేరుతో ప్రారంభించారు?

1) విద్యుత్ మిత్ర 2) శక్తి మిత్ర 3) వరుణ మిత్ర 4) ఉర్జ మిత్ర

**39.** ఎవరి నేతృత్వంలోని కమిటీ 2016, ఆగస్టు 26న కేంద్ర జల సంఘం, భూగర్భజల బోర్డులను విలీనం చేసి జాతీయ జల సంఘాన్ని ఏర్పాటు చేయాలని తన నివేదికను అందించింది?

1) ఎ.డి. మొహిలే కమిటీ 2) షీలా బేడీ కమిటీ

3) ప్రసాద్ కమిటీ 4) మిహిర్ షా కమిటీ

**40.** 2016, ఆగస్టు 29న 3వ జాతీయ ఆరోగ్య సదస్సును తిరుపతిలో నిర్వహించారు. ఈ సదస్సులో కేంద్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖామంత్రి జె.పి. నడ్డా 'మేరా హాస్పిటల్' పథకాన్ని ప్రారంభించారు. దీంతోపాటు మరొక పథకాన్ని కూడా ప్రారంభించారు. దాని పేరేంటి?

1) ప్రధానమంత్రి ఆరోగ్య బీమా యోజన 2) ప్రధానమంత్రి సాక్షరతా మిషన్

3) ప్రధానమంత్రి సాక్షరతా మంత్రిత్వ అభియాన్ 4) ప్రధానమంత్రి ఆరోగ్య అభియాన్

**41.** 'స్వచ్ఛభారత్' కార్యక్రమం చేపట్టి 2 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇండోశాన్ – 2016 సదస్సును న్యూదిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. అయితే ఈ సదస్సులో స్వచ్ఛ రైల్వే స్టేషన్‌గా ఏ స్టేషన్ అవార్డును గెలుచుకుంది?

1) పుణె 2) కాన్పూర్ 3) మైసూరు 4) చండీగఢ్

**42.** GST మండలి తొలి సమావేశం 2016, సెప్టెంబరులో న్యూదిల్లీలో జరిగింది. GST మండలి ఛైర్మన్ ఎవరు?

1) ప్రధానమంత్రి 2) కేంద్ర హోంశాఖా మంత్రి

3) కేంద్ర ఆర్థికమంత్రి 4) కేంద్ర ఆర్థికశాఖా కార్యదర్శి

**43.** సాధారణ బడ్జెట్‌లో రైల్వే బడ్జెట్‌ను విలీనం చేస్తూ 2016, సెప్టెంబరులో కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే ఏ కమిటీ నివేదిక ప్రకారం రైల్వే బడ్జెట్‌ను సాధారణ బడ్జెట్ నుంచి వేరు చేశారు?

1) ప్రిన్సిలర్ కమిటీ 2) వివేక్ దేబ్‌రాయ్ కమిటీ

3) కేంద్ర రైల్వే కమిటీ 4) అక్వర్త్ కమిటీ

**44.** 2016, సెప్టెంబరులో జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో నాలుగుచోట్ల ఐటీ టవర్లు ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. వాటిలో ఏ ప్రదేశం కింది జాబితాలో లేదు?

1) విశాఖపట్నం 2) విజయవాడ 3) తిరుపతి 4) అమరావతి

**45.** షేవింగ్ తర్వాత కిందివాటిలో ఏ పదార్థం ఉపయోగించడం వల్ల చర్మం మృదువుగా అనిపిస్తుంది?

1) ఆల్కహాల్ 2) ఇథిలీన్ గ్లైకాల్ 3) డై ఇథైల్ ఫ్తాలిటీ 4) ఏదీకాదు

**46.** జాతీయ స్థాయి బాలల పండగ బాలోత్సవ్ – 2016 ను ఎక్కడ నిర్వహించారు?

1) విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్) 2) మధురై (తమిళనాడు)

3) కొత్తగూడెం (తెలంగాణ) 4) గోవా

**47.** ఆసియా మహిళల హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో భారత్ 2 – 1 తేడాతో ఏ దేశంపై విజయం సాధించింది?

1) పాకిస్థాన్ 2) జపాన్ 3) చైనా 4) మలేసియా

www.eenadupratibha.net

**48.** అంతర్జాతీయ హాకీ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి భారతీయుడు ఎవరు?

1) అనూప్ కుమార్ 2) అనిల్ ఖన్నా 3) రాజేష్ వర్మ 4) నరిందర్ బత్రా

**49.** ఇండియా-ఆఫ్ఘనిస్థాన్ ల మధ్య 'వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం' ఎప్పుడు కుదిరింది?

1) 2010 2) 2011 3) 2012 4) 2014

**50.** GST కౌన్సిల్ తొలి సమావేశంలో GST పరిధి నుంచి మినహాయింపునకు గరిష్ఠ వార్షిక ఆదాయ పరిమితిని ఎంతగా నిర్ణయించారు (రూపాయలు లక్షల్లో)?

1) 10 2) 15 3) 20 4) 25

**51.** కింద పేర్కొన్న వివిధ జాబితాలకు సంబంధించి సరికానిది ఏది?

1) స్టాక్ ఎక్ఛేంజ్ – ఉమ్మడి జాబితా

2) అడవులు – ఉమ్మడి జాబితా

3) ప్రజారోగ్యం – రాష్ట్ర జాబితా

4) పోస్టాఫీస్ సేవింగ్స్ – కేంద్ర జాబితా

**52.** మనదేశంలో అఖిల భారత సమాఖ్య వ్యవస్థకు పునాదిగా భావించే చట్టం-

1) మింటో మార్లే సంస్కరణల చట్టం – 1909 2) మాంటేగ్ చెమ్స్‌ఫర్డ్ చట్టం – 1919

3) భారత ప్రభుత్వ చట్టం – 1935 4) భారత స్వాతంత్ర్య చట్టం – 1947

**53.** సమాఖ్య వ్యవస్థకు సంబంధించి కింది వ్యాఖ్యానాల్లో సరికానిది ఏది?

1) 'భారతదేశం బలమైన కేంద్రీకృత ధోరణితో బలహీనమైన సమాఖ్య లక్షణాలను కలిగి ఉంది' – ఐవర్ జెన్నింగ్స్

2) 'భారతదేశం వాస్తవికమైన సమాఖ్యను అనుసరిస్తుంది' – పాల్ ఆపిల్ బీ

3) 'భారతదేశం ఏ మాత్రం సమాఖ్య కాదు – ఎందుకంటే ఏకకేంద్ర లక్షణాలే దానిలో అధికం' – జి.ఎస్. జోషి

4) 'భారతదేశం ఒక బేరమాడే సమాఖ్య' – మారిస్ జోన్స్

**54.** కింది ఆర్టికల్స్‌కు సంబంధించిన సరికానిది ఏది?

1) ఆర్టికల్–263 – అంతర్‌రాష్ట్ర మండలి

2) ఆర్టికల్–249 – రాజ్యసభ ప్రత్యేక తీర్మానం ద్వారా రాష్ట్రజాబితాపై కేంద్ర శాసనం చేసే అధికారం

3) ఆర్టికల్–71 – కేంద్ర ప్రభుత్వ అధికార పరిధి

4) ఆర్టికల్–162 – రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధి

**55.** సమాఖ్య వ్యవస్థను భారత రాజ్యాంగంలో అంతర్భాగంగా సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా పేర్కొంది?

1) ఎస్.ఆర్. బొమ్మై కేసు 2) డి.ఎస్. నకారా కేసు

3) నళినీరాయ్ కేసు 4) మినర్వామిల్స్ కేసు

**56.** ఆదేశిక సూత్రాల పై ప్రముఖుల వ్యాఖ్యల్లో సరికానిది ఏది?

1) 'నిర్దేశిక నియమాలు మనదేశంలో ఆర్థిక ప్రజాస్వామ్యం స్థాపించడానికి ఉద్దేశించిన సూత్రాలు' – డా.బి.ఆర్. అంబేద్కర్

2) 'స్థానిక నియమాలు ఎంతో వైవిధ్య భరితమైన అంశాలతో కూడిన చెత్తబుట్ట లాంటివి' – టి.టి. కృష్ణమాచారి

3) 'ఆదేశిక సూత్రాలు, నూతన సంవత్సర తీర్మానాలు అవి ఆ రోజే ఉల్లంఘించబడినవి' – నసీరుద్దీన్ మహ్మద్

4) 'నిర్దేశిక నియమాల అమలు అనేది ప్రభుత్వాల చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంటుంది' – అల్లాడి కృష్ణస్వామి అయ్యర్

**57.** ఆదేశిక సూత్రాల అమలు అనేది ఏ అంశాలపై ఆధారపడి ఉంటుంది?

1) ప్రభుత్వానికి ఉన్న వనరుల లభ్యతపై

2) అధికారంలో ఉన్న ప్రభుత్వం ఇష్టంపై

3) న్యాయవ్యవస్థపై

4) పైవన్నీ

**58.** ఆదేశిక సూత్రాల్లో సామ్యవాద నియమాలకు సంబంధించిన అంశాల్లో కిందివాటిలో సరికానిది ఏది?

1) ఆర్టికల్ – 38 ప్రకారం ప్రభుత్వాలు సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజాసంక్షేమం కోసం పని చేయాలి.

2) ఆర్టికల్ – 39(ఇ) ప్రకారం కార్మికులు, స్త్రీలు, పురుషులకు వారి శారీరక ధారుడ్యానికి మించి పనులు అప్పగించరాదు.

3) ఆర్టికల్ – 42 ప్రకారం మాతా, శిశు సంక్షేమం కోసం కృషి చేయాలి. ప్రసూతి సౌకర్యాలు కల్పించాలి.

4) ఆర్టికల్ – 48(ఎ) ప్రకారం పర్యావరణం, అడవులు, వన్యమృగాల సంరక్షణకు కృషి చేయాలి.

**59.** ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక హక్కుల కంటే ఆదేశిక సూత్రాలే ఎక్కువ ప్రాముఖ్యం ఉన్నాయని ఆర్టికల్ – 19(1), 31, 31(సి) లను సవరించారు?

1) 24వ రాజ్యాంగ సవరణ చట్టం – 1971

2) 25వ రాజ్యాంగ సవరణ చట్టం – 1971

3) 42వ రాజ్యాంగ సవరణ చట్టం – 1976

4) 44వ రాజ్యాంగ సవరణ చట్టం – 1978

**60.** కింది ఆదేశిక సూత్రాల నిబంధనలో సరికానిది ఏది?

1) 47వ నిబంధన – మత్తు పానీయాల నిషేధం

2) 45వ నిబంధన – 6 నుంచి 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఉచిత నిర్బంధ విద్య

3) 48వ నిబంధన – గోవధ నిషేధం

4) 50వ నిబంధన – న్యాయశాఖను కార్యనిర్వాహక శాఖ నుంచి వేరు చేయాలి

**61.** కింది ప్రధానుల్లో వారి పరిపాలనా కాలం ఆధారంగా వరుసలో అమర్చగా సరికాని దాన్ని గుర్తించండి.

1) చరణ్ సింగ్, రాజీవ్ గాంధీ, వి.పి. సింగ్, చంద్రశేఖర్

2) రాజీవ్ గాంధీ, చరణ్ సింగ్, చంద్రశేఖర్, వి.పి. సింగ్

3) చరణ్ సింగ్, వి.పి. సింగ్, రాజీవ్ గాంధీ, చంద్రశేఖర్

4) చంద్రశేఖర్, వి.పి. సింగ్, చరణ్ సింగ్, రాజీవ్ గాంధీ

**62.** కింద పేర్కొన్న ప్రధానులు వారి కాలంనాటి ఉప ప్రధానులకు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

| ప్రధాని | | ఉపప్రధాని |
|---|---|---|
| 1) ఇందిరా గాంధీ | – | మొరార్జీ దేశాయ్ |
| 2) మొరార్జీ దేశాయ్ | – | చరణ్ సింగ్ |
| 3) చరణ్ సింగ్ | – | వై.బి. చవాన్ |
| 4) వి.పి. సింగ్ | – | జగ్జీవన్ రాం |

www.eenadupratibha.net

**63.** గవర్నరు తన పరిపాలనా నిర్వహణలో పార్లమెంట్‌కు/ రాష్ట్ర శాసనసభకు బాధ్యత వహించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా తీర్పునిచ్చింది?

1) ఆర్.ఎ. మెహతా వర్సెస్ గుజరాత్ 2) కె.పల్లవి వర్సెస్ పంజాబ్

3) బి.పి. సింఘాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 4) మోహిందర్ సింగ్ చావ్లా వర్సెస్ పంజాబ్

**64.** 1994లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభను రద్దు చేయాలని ఎన్టీఆర్ చేసిన సిఫార్సులను తిరస్కరించిన గవర్నరు ఎవరు?

1) శంకర్ దయాళ్ శర్మ 2) కృష్ణకాంత్ 3) రంగరాజన్ 4) కుముద్ బెన్ జోషి

**65.** 1985లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభను రద్దు చేయాలని ఎన్టీఆర్ చేసిన సిఫార్సులను అనుసరించి, రద్దు చేసిన గవర్నరు ఎవరు?

1) శంకర్‌దయాళ్ శర్మ 2) శారదా ముఖర్జీ 3) రాంలాల్ 4) రంగరాజన్

**66.** 1975లో ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని ఎవరు వేసిన పిటిషన్ ఆధారంగా అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిన్హా ఇచ్చిన తీర్పులో పేర్కొన్నారు?

1) రాందేవ్ 2) రాజా కృష్ణన్ 3) రాజ్ నారాయణ్ 4) రాజారాం మల్హోత్రా

**67.** అమెరికాలో అమల్లో ఉన్న Due process of law అనే సూత్రాన్ని ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు వినియోగించింది?

1) ఇందిరా సహానీ 2) మినర్వామిల్స్ 3) మేనకాగాంధీ 4) ఐ.ఆర్. కోయాల్హో

**68.** 1980లో మినర్వామిల్స్ కేసు సందర్భంగా 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఇందిరాగాంధీ ప్రభుత్వం ఆర్టికల్ – 368కు చేర్చిన ఏ క్లాజ్‌ను రద్దు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది?

1) 2వ 2) 4వ 3) 6వ 4) 7వ

**69.** కిందివారిలో సుప్రీంకోర్టులో మహిళా న్యాయమూర్తిగా పనిచేయనివారెవరు?

1) రంజనా రాయ్, సుజాతా మనోహర్ 2) జ్ఞాన్ సుధా మిశ్రా, రుమాపాల్

3) ఆర్. భానుమతి 4) నందినీ భట్టాచార్య

**70.** ఫుట్‌పాత్‌లపై నివసించే పేదలకు ముందుగా నోటీసు ఇచ్చి, వారు స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు పేర్కొంది?

1) ఓల్గా టెల్లిస్ 2) పరమానంద కటారా 3) ఎం.సి. రోహిత్ 4) నానీ పాల్కీవాలా

**71.** గ్రామపంచాయతీ జనాభా వార్డు మెంబర్ల సంఖ్యకు సంబంధించి కిందివాటిలో సరికాన్ని దాన్ని గుర్తించండి.

1) 300 వరకు ముగ్గురు

2) 501 నుంచి 1500 వరకు 9 మంది

3) 5001 నుంచి 10000 వరకు 15 మంది

4) 10001 నుంచి 15000 వరకు 17 మంది

**72.** కిందివాటిలో స్థానిక సంస్థలకు సంబంధించి సరైన వాక్యమేది?

1) భారత రాజ్యాంగంలోని 4వ భాగంలో ఆదేశిక సూత్రాల్లోని నిబంధన 40లో గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలి.

2) భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లోని అధికారాల విభజనకు సంబంధించి స్థానిక స్వపరిపాలనను రాష్ట్ర జాబితాలో నిర్దేశించారు.

3) స్థానిక స్వపరిపాలనా సంస్థలకు 1935 భారత ప్రభుత్వ చట్టం ద్వారా స్వయం ప్రతిపత్తి కల్పించాలి.

1) 1 మాత్రమే సరైంది 2) 2 మాత్రమే సరైంది

3) 3 మాత్రమే సరైంది 4) 1, 2, 3 సరైనవి

**73.** గ్రామ పంచాయతీ సర్పంచ్‌ను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవాలని సిఫార్సు చేసిన కమిటీ ఏది?

1) దంత్‌వాలా కమిటీ 2) జలగం వెంగళరావు కమిటీ
3) నరసింహం కమిటీ 4) పైవన్నీ

**74.** గ్రామపంచాయతీకి పోటీచేసే వ్యక్తికి ఉండాల్సిన అర్హతకు సంబంధించి సరికానిది?

1) 18 సంవత్సరాలు నిండి ఉండాలి.
2) ఆ వ్యక్తికి 1995, మే 30 తర్వాత ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉండరాదు.
3) శాసనసభకు పోటీ చేయడానికి కావాల్సిన అర్హతలు అన్నీ కలిగి ఉండాలి.
4) పైవన్నీ

**75.** జిల్లా పరిషత్‌లోని వ్యవసాయాభివృద్ధి స్థాయీ సంఘానికి అధ్యక్షుడిగా ఎవరు వ్యవహరిస్తారు?

1) జడ్పీ ఛైర్మన్ 2) జడ్పీ వైస్ ఛైర్మన్ 3) జడ్పీ సీఈవో 4) జిల్లా కలెక్టరు

**76.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) రాజ్యసభ పదవీకాలం – 6 సంవత్సరాలు
2) రాజ్యసభలో దిల్లీ నుంచి ముగ్గురు, పాండిచ్చేరి నుంచి ఒకరు చొప్పున సభ్యులు ఉంటారు.
3) రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను, రాజ్యసభకు 12 మంది విశిష్ట వ్యక్తులను నామినేట్ చేస్తారు.
4) రాజ్యసభకు అత్యధిక కాలం నాయకుడిగా మన్మోహన్‌సింగ్ వ్యవహరించారు.

**77.** కిందివారిలో రాజ్యసభకు డిప్యూటీ ఛైర్మన్‌గా వ్యవహరించనివారు ఎవరు?

1) వయోలెట్ అల్వా 2) ప్రతిభా పాటిల్ 3) నజ్మా హెప్తుల్లా 4) సుష్మా స్వరాజ్

**78.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) లోక్‌సభలో మొదటి ప్రధాన ప్రతిపక్ష నేత – కమలాపతి త్రిపాఠి
2) ప్రస్తుతం రాజ్యసభకు నాయకుడు – అరుణ్ జైట్లీ
3) ప్రస్తుతం రాజ్యసభకు ఛైర్మన్ – హమీద్ అన్సారీ
4) ప్రస్తుతం లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ – తంబిదురై

**79.** రాజ్యసభలో వివిధ రాష్ట్రాలకు కేటాయించిన సీట్లకు సంబంధించి సరికానిది-

1) కేరళ – 8 2) ఆంధ్రప్రదేశ్ – 11 3) మధ్యప్రదేశ్ – 11 4) ఉత్తర్‌ప్రదేశ్ – 31

**80.** లోక్‌సభలో వివిధ రాష్ట్రాలకు కేటాయించిన సీట్లకు సంబంధించి సరికానిది ఏది?

1) ఆంధ్రప్రదేశ్ – 25 2) తమిళనాడు – 36 3) రాజస్థాన్ – 25 4) మహారాష్ట్ర – 48

**81.** విధాన పరిషత్ అధ్యక్షుడికి .........

1) ఓటు వేసే హక్కు ఉండదు.
2) సమానంగా ఓట్లు వచ్చిన సందర్భంగా మాత్రమే ఓటు వేసే హక్కు ఉంటుంది.
3) ఇతర సభ్యుల మాదిరిగా ఒక ఓటు ఉంటుంది.
4) సవరణ బిల్లుల సందర్భంలో మాత్రమే ఓటు హక్కు ఉంటుంది.

**82.** రాష్ట్ర ఆగంతుక నిధిని నిర్వహించేది ఎవరు?

1) రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి 2) రాష్ట్ర గవర్నరు
3) రాష్ట్ర ముఖ్యమంత్రి 4) రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



www.eenadupratibha.net

**83.** రాజ్యాంగంలోని ఏ ప్రకరణ రాష్ట్ర విధాన మండలి ఏర్పాటు లేదా రద్దు గురించి తెలియజేస్తుంది?

1) 169 2) 196 3) 123 4) 132

**84.** విధానసభ సభ్యత్వానికి పోటీచేసే వ్యక్తికి సంబంధించిన అర్హతల్లో కిందివాటిలో లేనిది గుర్తించండి.

1) పార్లమెంటు చట్టం ద్వారా నిర్ణయించే ఇతర అర్హతలన్నీ ఉండాలి.

2) కనీసం 20 ఏళ్లు నిండి ఉండాలి.

3) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.

4) అన్నీ

**85.** ఎన్టీఆర్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించినప్పుడు ఉన్న గవర్నరు ఎవరు?

1) రామ్‌లాల్ 2) రంగరాజన్

3) కందూభాయ్ 4) రామ్ నాయక్

**86.** కిందివాటిలో సరైంది?

ఎ) అమెరికా సమాఖ్యలో రాష్ట్రాల అధికారాలన్నీ ప్రస్తావించి, మిగిలిన అధికారాలు కేంద్రానికి ఇచ్చారు.

బి) కెనడాలో రాష్ట్రాల అధికారాలన్నీ ప్రస్తావించి, మిగిలిన అధికారాలు కేంద్రానికి ఇచ్చారు.

1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఎ లేదా బి

**87.** కిందివాటిలో సరైంది?

ఎ) అమెరికాలో కేంద్ర అధికారాలన్నీ ప్రస్తావించి, మిగిలిన అధికారాలు రాష్ట్రాలకు ఇచ్చారు.

బి) కెనడాలో కేంద్ర అధికారాలన్నీ ప్రస్తావించి, మిగిలిన అధికారాలు రాష్ట్రాలకు ఇచ్చారు.

1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఎ లేదా బి

**88.** కిందివాటిలో భారత రాజ్యాంగం దేన్ని అవలంబిస్తుంది?

ఎ) కేంద్ర అధికారాలన్నీ ప్రస్తావించి మిగిలిన అధికారాలు రాష్ట్రాలకు ఇచ్చారు.

బి) రాష్ట్ర అధికారాలన్నీ ప్రస్తావించి మిగిలిన అధికారాలు కేంద్రానికి ఇచ్చారు.

1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఎ లేదా బి

**89.** అధికార విషయంలో భారత సమాఖ్య-

ఎ) కేంద్రీకరణ బి) వికేంద్రీకరణ

1) ఎ 2) బి 3) ఎ లేదా బి 4) ఎ, బి

**90.** పరిపాలనా విషయంలో భారత సమాఖ్య-

ఎ) కేంద్రీకరణ బి) వికేంద్రీకరణ

1) ఎ 2) బి 3) ఎ లేదా బి 4) ఎ, బి

**91.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) 89వ రాజ్యాంగ సవరణ చట్టం – 2004 ప్రకారం ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రెండుగా విభజించారు.

2) ఎస్టీ కమిషన్ తన నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తుంది.

3) ఎస్సీ కమిషన్ తన నివేదికను పార్లమెంట్‌కు సమర్పిస్తుంది.

4) ఎస్టీ కమిషన్ సివిల్ కోర్టు అధికారాలను కలిగి ఉంటుంది.

**92.** నేషనల్ ఎస్టీ కమిషన్‌కు సంబంధించి కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) తొలి ఛైర్మన్ – కున్వర్ సింగ్

2) ప్రస్తుత ఛైర్మన్ – రామేశ్వర్ ఓరాన్

3) ఛైర్మన్‌కు కేంద్ర కేబినెట్ మంత్రి హోదా లభిస్తుంది

4) సభ్యులకు డిప్యూటీ మంత్రుల హోదా లభిస్తుంది

**93.** భారత ప్రభుత్వం 2012లో ప్రకటించిన గిరిజన తెగల జాబితాలో లేనిది-

1) హిల్ కోర్వా 2) అబుల్ నూరియా 3) ఓజాన్ 4) కొడగు

**94.** 'డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ స్కీమ్ ఫర్ నేషనల్ ఇంటిగ్రేషన్ త్రూ ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్' పథకానికి సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) కులాంతర వివాహం చేసుకున్న నవదంపతులకు రూ.5 లక్షల ప్రోత్సాహకం.

2) కులాంతర వివాహం చేసుకున్న నవదంపతులకు రూ.2.5 లక్షల ప్రోత్సాహకం.

3) మొత్తం ప్రోత్సాహకంలో 50% అయిదేళ్ల కాలానికి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తారు.

4) నవదంపతుల్లో ఒకరు ఎస్సీ లేదా ఎస్టీ అయితే ఇరువురి వార్షిక ఆదాయం రూ.5 లక్షలు దాటనివారు అర్హులు.

**95.** MADAకు సంబంధించి కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) Modified Area Development Approach

2) Manufacture Area Development Alternation

3) దేశంలో ఇప్పటి వరకు గుర్తించిన సంఖ్య 259

4) కనీసం 10 వేల జనాభా ఉండి, దానిలో 50% లేదా అంతకంటే ఎక్కువ ఎస్టీ జనాభా ఉన్న ప్రాంతాలు

**96.** కింది ఏ కేసులో సుప్రీంకోర్టు ప్రాస్పెక్టివ్ ఓవర్ రూలింగ్‌ను వివరించింది?

1) కేశవానంద భారతి కేసు వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ

2) గోలక్‌నాథ్ కేసు వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్

3) చంపకం దొరైరాజన్ కేసు వర్సెస్ స్టేట్ ఆఫ్ మద్రాస్

4) కౌరా సింగ్ కేసు వర్సెస్ భారత ప్రభుత్వం

**97.** 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించిన ప్రధానమంత్రి ఎవరు?

1) రాజీవ్ గాంధీ 2) పి.వి. నరసింహారావు 3) ఇందిరా గాంధీ 4) జవహర్‌లాల్ నెహ్రూ

**98.** రాష్ట్రపతిని ప్రత్యక్ష పద్ధతిపై ఎన్నుకోవాలని రాజ్యాంగ పరిషత్‌లో ప్రతిపాదించిన వారెవరు?

1) డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 2) బాబూ రాజేంద్రప్రసాద్

3) జవహర్‌లాల్ నెహ్రూ 4) హెచ్.వి. కామత్

**99.** రాష్ట్రపతికి 'ఆర్డినెన్స్'ను జారీచేసే అవకాశం ఎప్పుడు ఉంటుంది?

1) దేశంలో ఆర్థిక అత్యవసర పరిస్థితిని విధించినప్పుడు

2) సుప్రీంకోర్టు ఆదేశించినప్పుడు

3) పార్లమెంటు సమావేశంలో లేనప్పుడు

4) పైవన్నీ సరైనవే

**100.** రాష్ట్రపతి పదవీకాలం ముగిసిన తర్వాత ఆ స్థానాన్ని ఎంత సమయంలోపు భర్తీ చేస్తారు?

1) పదవీకాలం ముగియకముందే
2) 12 నెలల్లోపు
3) 6 నెలల్లోపు
4) నిర్దేశిత సమయం లేదు

**101.** రెండో ప్రణాళిక నుంచి ఏడో ప్రణాళిక వరకు కిందివారిలో ఎవరి వ్యూహాన్ని అమలు చేశారు?

1) జవహర్‌లాల్ నెహ్రూ – హరడ్ డోమర్
2) మహలనోబిస్ – జవహర్‌లాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ – జాన్ మథాయ్
4) డి.ఆర్. గాడ్గిల్ – మొరార్జీ దేశాయ్

**102.** కిందివాటిలో నీతి ఆయోగ్‌కు సంబంధించి సరైంది ఏది?

1) ఇది ఒక థింక్ ట్యాంక్‌లా పనిచేస్తుంది.
2) దీనిలో ప్రాంతీయ మండళ్లు ఉంటాయి.
3) దీనిలో రాష్ట్రాలు ఎక్కువ పాత్ర పోషిస్తాయి.
4) పైవన్నీ

**103.** మహలనోబిస్ నాలుగు రంగాల ప్రణాళికా నమూనాలోని అంశం-

ఎ) మూలధన ఉత్పత్తి రంగం
బి) వినియోగ వస్తు పరిశ్రమ
సి) వ్యవసాయం, కుటీర, చిన్న పరిశ్రమలు
డి) సేవల రంగం

1) ఎ, బి
2) ఎ మాత్రమే
3) ఎ, బి, సి
4) ఎ, బి, సి, డి

**104.** 1930 – 31 నుంచి 1980 – 81 మధ్య సరాసరి వృద్ధిరేటు 3.4 శాతంగా ఉంది. దీన్ని ప్రొ. రాజ్‌క్రిష్ణ 'హిందూ గ్రోత్ రేట్' అని వర్ణించడానికి కారణం ఏమిటి?

1) అనుకున్న వృద్ధి సాధించడం
2) తక్కువ వృద్ధి నమోదు కావడం
3) తలసరి ఆదాయం, సానుకూల పెరుగుదల
4) అనుకున్న వృద్ధి సాధించడం; తలసరి ఆదాయం, సానుకూల పెరుగుదల

**105.** పారిశ్రామిక విత్త రంగంలో శిఖరాగ్ర సంస్థ ఏది?

1) IFCI
2) IDBI
3) ICICI
4) SIDBI

**106.** కిందివాటిలో మహారత్న హోదాకు అవసరమైన అర్హతలు ఏవి?

ఎ) నవరత్న హోదా పొంది ఉండాలి.
బి) నికర ఆస్తులు రూ.5 వేల కోట్లు ఉండాలి.
సి) 3 సంవత్సరాలు లాభం పొందుతూ ఉండాలి.
డి) ఒక సంవత్సర నికర లాభం రూ.5 వేల కోట్లు ఉండాలి.

1) ఎ, బి
2) బి, డి
3) ఎ, సి, డి
4) ఎ, బి, సి, డి

**107.** ఏ పారిశ్రామిక తీర్మానం న్యూక్లియస్ సంస్థలు అనే కొత్త భావనను ప్రవేశపెట్టింది?

1) పారిశ్రామిక తీర్మానం – 1980
2) పారిశ్రామిక తీర్మానం – 1991
3) పారిశ్రామిక తీర్మానం – 1956
4) పారిశ్రామిక తీర్మానం – 1977

**108.** ఎల్‌పీజీ నమూనాగా ఏ పారిశ్రామిక తీర్మానాన్ని పేర్కొంటారు?

1) పారిశ్రామిక తీర్మానం – 2006
2) పారిశ్రామిక తీర్మానం – 1991
3) పారిశ్రామిక తీర్మానం – 1980
4) పారిశ్రామిక తీర్మానం – 1956

**109.** పారిశ్రామిక తీర్మానం – 1977 ప్రకారం చిన్న పరిశ్రమలపై పెట్టుబడి వ్యయమెంత?

1) రూ.2 లక్షలు 2) రూ.3 కోట్లు 3) రూ.10 లక్షలు 4) రూ.5 లక్షలు

**110.** పారిశ్రామిక తీర్మానం – 1973 'కోర్' రంగం కింద ఎన్ని పరిశ్రమలను చేర్చింది?

1) 35 2) 19 3) 8 4) 26

**111.** కిందివాటిలో భారతదేశానికి చెందిన బహుళజాతి సంస్థ ఏది?

ఎ) ఫోర్డ్ బి) ఏషియన్ పెయింట్స్

సి) కార్గిల్ ఫుడ్స్ డి) ఇన్ఫోసిస్

1) సి మాత్రమే 2) సి, డి 3) బి, డి 4) బి, సి, డి

**112.** భారతదేశంలో ప్రైవేటు రంగంలో ఏక స్వామ్యాల నియంత్రణకు ఏ చట్టాన్ని రూపొందించారు?

1) FERA చట్టం 2) FEMA చట్టం 3) MRTP చట్టం 4) PICCI చట్టం

**113.** బహుళజాతి సంస్థలు పని ప్రదేశాన్ని ఎంచుకోవడానికి ఉపయోగించే సూచికలు-

ఎ) మార్కెట్లు దగ్గరగా ఉండటం

బి) తక్కువ వేతనంలో శ్రామికుల లభ్యత

సి) తమ ప్రయోజనాలు కాపాడే ప్రభుత్వ విధానాలు

డి) ఉత్పత్తి కారకాల అందుబాటు

1) సి మాత్రమే 2) డి మాత్రమే 3) ఎ, బి 4) ఎ, బి, సి, డి

**114.** FDI అంటే ఏమిటి?

1) విదేశీయులు భారత సంస్థల్లో సెక్యూరిటీలను కొనుగోలు చేయడం.

2) విదేశీయులు మనదేశంలో పరిశ్రమలు స్థాపించి నిర్వహించడం.

3) పై రెండూ

4) ఏదీకాదు

**115.** గాట్ ప్రపంచ కార్యాలయం ఎక్కడ ఉంది?

1) న్యూయార్క్ 2) జెనీవా 3) వాషింగ్టన్ 4) హేగ్

**116.** కిందివాటిలో కమతాల సగటు పరిమాణం అధికంగా ఉన్న రాష్ట్రం ఏది?

1) పంజాబ్ 2) నాగాలాండ్ 3) కేరళ 4) పశ్చిమ్ బంగా

**117.** భారతదేశంలో మొదటి వ్యవసాయ విధానాన్ని ఎప్పుడు ప్రకటించారు?

1) 1993 2) 1975 3) 1951 4) 1965

**118.** జాతీయ రైతు కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1952 2) 1995 3) 1986 4) 2004

**119.** భారతదేశంలో భూ గరిష్ఠ పరిమితి చట్టాన్ని మొదటిసారిగా ఎక్కడ అమలు చేశారు?

1) పశ్చిమ్ బంగా 2) జమ్మూకశ్మీర్ 3) బిహార్ 4) ఒడిశా

**120.** 1948లో మధ్యవర్తుల తొలగింపు చట్టాన్ని మొదటగా ఏ రాష్ట్రంలో అమలు చేశారు?

1) హైదరాబాద్ 2) మద్రాస్ 3) రాజస్థాన్ 4) పంజాబ్

**121.** జాతీయ ఆహార భద్రతా మిషన్ ప్రకారం 2011 – 2012 సంవత్సరం నాటికి బియ్యం, గోధుమలు, పప్పు ధాన్యాలను ఎన్ని మిలియన్ టన్నులకు పెంచాలని నిర్ణయించింది?

1) 10, 8, 2　2) 15, 10, 5　3) 50, 26, 13　4) 6, 10, 4

**122.** జాతీయ ఆహార భద్రతా బిల్లును ఎప్పుడు ఆమోదించారు?

1) 2013, సెప్టెంబరు 12　2) 2012, సెప్టెంబరు 15
3) 2013, జనవరి 1　4) 2011, జులై 26

**123.** కిందివాటిలో జాతీయ ఆహార భద్రతా చట్టానికి సంబంధించి సరైంది?

ఎ) గ్రామీణ ప్రాంతవాసులు 75% చట్ట పరిధిలోని వస్తారు.

బి) అర్హత ఉన్న ప్రత్యేక వ్యక్తికి నెలకు 5 కేజీల ఆహార ధాన్యాలు ఉచితంగా ఇవ్వాలి.

సి) పట్టణ ప్రాంతవాసులు 50% మంది ఈ పథకం పరిధిలోకి వస్తారు.

డి) 6 నుంచి 14 ఏళ్లలోపు పిల్లలకు పాఠశాలలో ఉచిత భోజన సదుపాయం కల్పించాలి.

1) ఎ, బి　2) బి, డి　2) ఎ, సి, డి　4) ఎ, బి, సి, డి

**124.** జాతీయ ఆహార భద్రత చట్టం ప్రకారం అంత్యోదయ పథకం అమలుదారులకు నెలకు ఎన్ని కిలోల ఆహార ధాన్యాలను అందించాలి?

1) 50　2) 10　3) 15　4) 35

**125.** 'అప్లయిడ్ న్యూట్రిషన్ పథకం'ను ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 1951　2) 1963　3) 2012　4) 1978

**126.** వ్యవసాయ ధరల కమిషన్‌ను నియమించాలని సూచించిన కమిటీ-

1) రాజా చెల్లయ్య కమిటీ　2) ఎల్.కె. ఝా కమిటీ
3) హెచ్.ఆర్. దవే కమిటీ　4) నారిమన్ కమిటీ

**127.** మనదేశంలో వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు నిర్ణయించేది-

1) వ్యవసాయ, ధరల, వ్యయాల కమిషన్　2) ఆర్థిక శాఖ
3) వ్యవసాయ శాఖ　4) ఏదీకాదు

**128.** భారత ప్రభుత్వం ఎప్పటి నుంచి వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ప్రకటిస్తోంది?

1) 1985　2) 1956　3) 1965　4) 1991

**129.** వ్యవసాయ వ్యయాల, ధరల కమిషన్ (CACP) ప్రస్తుత ఛైర్మన్ ఎవరు?

1) మహేంద్ర దేవ్　2) రంగరాజన్　3) అరుణ్ జైట్లీ　4) నాచెయ్యప్ప

**130.** E – NAM మార్కెట్ వ్యవస్థను ప్రారంభించిన ప్రధానమంత్రి ఎవరు?

1) జవహర్‌లాల్ నెహ్రూ　2) లాల్‌బహదూర్ శాస్త్రి
3) వాజ్‌పేయీ　4) నరేంద్ర మోదీ

**131.** కిందివాటిలో సేన్ (Sen's) పేదరికపు సూచీకి సంబంధించి సరైంది ఏది?

1) ఆదాయ పంపిణీలో ఒక భాగాన్ని విశ్లేషిస్తుంది.

2) మొత్తం ఆదాయ పంపిణీని విశ్లేషిస్తుంది.

3) ఆదాయ పంపిణీకి సంబంధించిన సూచిక కాదు.

4) ప్రాంతీయ అసమానతల సూచిక.

**132.** సాపేక్ష పేదరికాన్ని పూర్తిగా అంచనా వేసే సూచిక ఏది?

1) పర్ క్యాపిటా ఇన్‌కమ్ 2) లారెంజ్ వక్రరేఖ 3) కేన్స్ ఇండెక్స్ 4) ఏదీకాదు

**133.** మనదేశంలో ఆదాయ అసమానతలు లేకుంటే ఆదాయ సమపంపిణీ రేఖ, లారెంజ్ వక్రరేఖ ఏవిధంగా ఉంటాయి?

1) కుంభాకారం 2) పుటాకారం 3) సమానం 4) రెక్టాంగిల్లో హైపర్‌బోలా

**134.** భారతదేశంలో ఆదాయ అసమానతలకు కారణం-

1) ద్రవ్యోల్బణం 2) ప్రాంతీయ అసమానతలు

3) వ్యక్తిగత ఆస్తులపై స్వేచ్ఛ 4) అన్నీ

**135.** గ్రామీణ ప్రాంతంలో ఆర్థిక అసమానతలకు ముఖ్య కారణం ఏమిటి?

1) విద్య 2) పేదరికం

3) భూసంస్కరణల అమల్లో లోపం 4) ధరల పెరుగుదల

**136.** 'కనీస కష్ట ప్రయత్నాన్ని' ప్రదర్శించినట్లయితే ఆర్థికవృద్ధిని సాధించవచ్చని ఎవరు చెప్పారు?

1) హర్వే లైబిన్‌స్టీన్ 2) ఈడాన్ 3) కీన్స్ 4) హర్షన్

**137.** జాతీయాదాయంలో కనీసం 10% పొదుపు చేసి, పరిశ్రమలపై పెట్టుబడి పెట్టినట్లయితే అభివృద్ధి చెందుతున్న దేశాలు 'టేకాఫ్' అనే క్లిష్టమైన దశను సులువుగా దాటగలవు అని చెప్పింది ఎవరు?

1) రిబర్ట్ ఆర్‌నెల్సన్ 2) డబ్ల్యూ.డబ్ల్యూ. రోస్టన్

3) కేన్స్ 4) రికార్డో

**138.** అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వ్యవసాయ రంగంలో శ్రామికుల ఉపాంత ఉత్పాదకత ఏవిధంగా ఉండొచ్చు?

1) శూన్యం 2) రుణాత్మకం

3) ధనాత్మకం 4) శూన్యం లేదా రుణాత్మకం

**139.** కిందివాటిలో ముందంజ, వెనుకంజ అనే బంధాలున్న పరిశ్రమ ఏది?

1) పంచదార 2) ఇనుము, ఉక్కు 3) వస్త్ర 4) జనపనార

**140.** సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?

1) రాగ్నర్ నర్క్స్ 2) హర్షమన్ 3) ఎం.ఎన్. రావు 4) దాదాభాయ్ నౌరోజీ

**141.** UNO బాలల సంవత్సరంగా ప్రకటించిన ఏడాది-

1) 1979 2) 1969 3) 1959 4) 1989

**142.** ILO 1973లో చేసిన ఏ ఒప్పందాన్ని దేశాలు ఆమోదించి 14 – 16 ఏళ్ల మధ్య పరిమితిని విధించాయి?

1) కనీస విద్యా వయసు ఒప్పందం 2) కనీస వయసు ఒప్పందం

3) కనీస మేధో వయసు ఒప్పందం 4) కనీస ఎదుగుదల వయసు ఒప్పందం

**143.** A) ప్రతిపాదన: నవంబరు 20ను బాలల హక్కుల పరిరక్షణ దినంగా గుర్తించారు.

B) కారణం: భారతదేశం సీఆర్‌సీపై ఈ రోజే ఒడంబడికపై సంతకం చేసింది.

1) A తప్పు, B ఒప్పు.

2) A, B ఒప్పు. A కు B సరైన వివరణ.

3) A, B తప్పు.

4) A, B ఒప్పు. A కు B సరైన వివరణ కాదు.

**144.** ఒక వ్యక్తిని లేదా సంస్థను తమ ప్రాథమిక బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించమని ఆదేశించే రిట్ ఏది?

1) హెబియస్ కార్పస్ 2) కోవారెంటో 3) సెర్షియోరరీ 4) మాండమస్

**145.** ప్రస్తుత ఎన్‌సీపీసీఆర్ (నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ ఛైల్డ్ రైట్స్) ఛైర్‌పర్సన్ ఎవరు?

1) స్తుతి నరెన్ కాకర్ 2) శాంతా సిన్హా 3) రాధిక ఆప్టే 4) కిరణ్ మోరే

**146.** ట్రికిల్ డౌన్ సిద్ధాంతం ఆధారంగా మహలనోబిస్ ఏ నమూనాను ప్రతిపాదించారు?

1) 2 సెక్టార్ నమూనా 2) 4 సెక్టార్ నమూనా 3) 3 సెక్టార్ నమూనా 4) 6 సెక్టార్ నమూనా

**147.** ఏ ప్రణాళికా కాలంలో 'మిలియన్ బావుల పథకం'ను ప్రారంభించారు?

1) ప్రణాళిక విరామంలో 2) 4వ 3) 7వ 4) 5వ

**148.** ఏ ప్రణాళికా కాలంలో రెండో పారిశ్రామిక విధాన తీర్మానాన్ని చేశారు?

1) 3వ 2) 1వ 3) 4వ 4) 2వ

**149.** ఏ ప్రణాళికా సామాజిక సేవలకు అత్యధిక కేటాయింపులు చేశారు?

1) 11వ 2) 10వ 3) 9వ 4) 12వ

**150.** ఏ ప్రణాళికా కాలంలో పి.వి. నరసింహారావు ఎల్‌పీజీ సంస్కరణలను ప్రవేశపెట్టారు?

1) 8వ 2) 7వ 3) 9వ 4) 6వ

## సమాధానాలు

1-2; 2-4; 3-2; 4-3; 5-1; 6-3; 7-1; 8-2; 9-2; 10-4; 11-3; 12-4; 13-2; 14-1; 15-3; 16-4; 17-4; 18-1; 19-2; 20-3; 21-2; 22-1; 23-2; 24-4; 25-3; 26-1; 27-3; 28-2; 29-2; 30-3; 31-2; 32-4; 33-4; 34-4; 35-1; 36-2; 37-3; 38-4; 39-4; 40-3; 41-2; 42-3; 43-4; 44-4; 45-1; 46-2; 47-2; 48-4; 49-2; 50-3; 51-1; 52-3; 53-3; 54-3; 55-1; 56-4; 57-1; 58-4; 59-3; 60-2; 61-1; 62-4; 63-1; 64-2; 65-1; 66-3; 67-3; 68-2; 69-4; 70-1; 71-1; 72-4; 73-4; 74-1; 75-1; 76-1; 77-4; 78-1; 79-1; 80-2; 81-2; 82-2; 83-1; 84-2; 85-1; 86-2; 87-1; 88-1; 89-1; 90-2; 91-3; 92-4; 93-3; 94-1; 95-2; 96-2; 97-1; 98-4; 99-3; 100-1; 101-2; 102-4; 103-4; 104-2; 105-4; 106-3; 107-1; 108-2; 109-3; 110-2; 111-3; 112-3; 113-4; 114-2; 115-2; 116-2; 117-1; 118-4; 119-2; 120-2; 121-1; 122-1; 123-3; 124-4; 125-2; 126-2; 127-1; 128-3; 129-1; 130-4; 131-1; 132-2; 133-3; 134-4; 135-3; 136-1; 137-2; 138-4; 139-2; 140-1; 141-1; 142-2; 143-4; 144-4; 145-1; 146-2; 147-3; 148-4; 149-1; 150-1.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞా అకాడెమీకి చెందిన నిపుణులు రూపొందించారు.)**